# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

శనివారం 30 ఆగస్టు 2025

పేజీలు : 10



## పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల జిల్లా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని,వరదల వల్ల పంటలు మునిగిపోయి నష్టపోయిన రైతాంగాన్ని గుర్తించి సర్వే చేసి రైతులను ఆదుకోవాలని సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి ని కోరారు శుక్రవారం నాడు సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ను కలిసి భారీ వర్షాల వల్ల కలిగిన నష్టాలను వివరిస్తూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మంద పవన్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా భారీ వర్షాలు కురిసాయని, వర్షాల వల్ల వచ్చిన వరదలతో అనేక గ్రామాల్లో పంటలు మునిగిపోయి,పంటలన్నీ ఇసుక మేటలతో,బురదతో నిండిపోయాయని, అకాల వర్షాలతో పంట నష్టం చేకూరడంతో రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉన్నారని,దీనిపై అధికార యంత్రాంగం సర్వే చేయాలని..

## భూములు కోల్పోయిన రైతులకు అండగా ఉంటా.



మండల పరిధిలోని తొగర్పల్లి గ్రామ శివారులో 418 సర్వే నంబర్లో భూమిని కోల్పోయిన రైతులకు ఇళ్ల స్థలాలు ఇప్పివాల్సిందిగా భారతీయ జనతా పార్టీ మండల పార్టీ పక్షాన కోరారు. ఈ సందర్భంగా ఎంపి రఘునందన్ రావు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తాం అని చెప్పి తొగర్పల్లి రైతుల దగ్గర భూమి తీసుకున్నారు. దానికి పరిహారంగా భూమి కోల్పోయిన రైతులకు పరిహారంతో పాటు ఇళ్ల స్థలాలు కూడా ఇస్తాం అన్నారు.

## కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో కదిలిన పంచాయతీ అధికారులు



అక్రమాలపై పంచాయతీ అధికారుల ఉక్కుపాదం. ప్రజా జ్యోతి దినపత్రిక ఎఫెక్ట్..
స్పందించిన జిల్లా మండల పంచాయతీ అధికారులు.
ప్రహరీ గోడ కూల్చివేత, బాబా సీజ్.







# విపత్తులో ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి.

**రాయన్ పల్లి ప్రాజెక్టును సందర్శించిన**
**మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి.**
**రాయిన్పల్లి పంపింగ్ ఛానల్ ను పునరుద్ధరించాలి.**
**నీటిలో కొట్టుకుపోయిన ఎనిమిది దిమ్మెలు, ధోనె.**
**2వేల ఎకరాలకు సాగునీటి సౌకర్యం కల్పించాలి.**



మెదక్ (ప్రజాజ్యోతి ) ఆగస్టు 29 : మెదక్ మండలంలోని రాయన్ పల్లి ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఏం పద్మ దేవేందర్రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాయన్ పల్లి ప్రాజెక్ట్ దిగువన 2000 ఎకరాల్లో పంట పొలాలకు నీటిని అందిస్తున్నదని అన్నారు. ప్రాజెక్ట్ సంబంధించిన పుష్పల వాగు పైన నిర్మించిన దోనే పంపింగ్ ఛానల్ నీళ్ల సరఫరా కెనాల్ కు పంపింగ్ చేసేది ఈ దోనే. మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వరద ఉధృతికి దిమ్మెలు దోనే కొట్టుకపోయిది అన్నారు.దీని వల్లనా 2000 ఎకరాలకు నీళ్ల అందించే వసతి పోయింది.కాబట్టి 7 గ్రామాలకు సంబదించిన పంట పొలాలకు నీటి సౌకర్యం కలిగే వసతి కూడా లేకుండా పొయ్యింది అన్నారు. దీని వల్లనా రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురువుతాయి. ప్రభుత్వం వెంటనే ఈ దోనే పనులను పునరుద్దరించాలి.కెనాల్ ఛానల్ పనులను యుద్ధప్రాతి పదికన పనులను నిర్మించి రైతులకు ఆదుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఇలాంటి విపత్తు పరిస్థితులలో ప్రభుత్వం ఈ దోనే నిర్మాణ పనులను వెంటనే చెపట్టాలని పేర్కొన్నారు. వీరితోపాటు జడ్పీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం.అంజ గౌడ్ , నాయకులు కిష్టయ్య ,రవీందర్ తదితరులు ఉన్నారు .

# నిమజ్జన కార్యక్రమానికి మౌలిక సదుపాయాలను పర్యవేక్షించిన

**తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్. గిరిధర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి**



**జహీరాబాద్,ఆగస్టు 29(ప్రజా జ్యోతి న్యూస్ )** మండలం, టౌన్ గణేష్ నిమజ్జనోత్సవంకీ ప్రధాన రహదారులు మరియు జహీరాబాద్ మండల కోత్తూరు నారింజ ప్రాజెక్ట్ సమీపంలో విద్యుత్ దీపాలకు సంభందించి అన్ని శాఖల అధికారులకు వెంటనే పనులు పూర్తి చెయ్యా లని తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి ఆదేశించారు. ఈ సందర్భంగా శుక్రవారం అల్గోల్ ప్రధాన రహదారి నుండి కోత్తూర్ వరకు ప్రధాన రహదారులను మరియు నారింజ ప్రాజెక్టును పర్యవేక్షించారు. అసం పూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చెయ్యాలని ఆదేశించారు, నిమజ్జనోత్సవం లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణం నిమజ్జనోత్సవం జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, మాజీ కౌన్సిలర్లు రాజశేఖర్,డిసిసి ఉపాధ్యక్షుడు ముల్తాని, సీనియర్ నాయకులు శుక్లవర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,కోత్తూర్ గ్రామ మాజీ సర్పంచ్ జగన్మోహన్, హర్షవర్ధన్ రెడ్డి, అశ్విన్ పాటిల్, జగదీశ్వర్ రెడ్డి, బాణోత్ రాజు నాయక్, జగదీశ్ గుప్తా మరియు సర్వజనిక్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సంగప్ప ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి రంగా అరుణ్, ప్రజాప్రతి నిధులు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమీల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



**కొల్చారం (ప్రజాజ్యోతి) ఆగస్టు 29 :** రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవనంద సరస్వతి స్వామిని శుక్రవారం నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి దర్శించుకొని ఆశీస్సులు తీసుకున్నారు. తుక్కాపూర్ వద్ద మంజీరా నదిలో మహిళ టేక్మాల్ ప్రమీల గల్లంతైన సంఘటన తెలుసుకున్న ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ప్రమీల కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్య పడొద్దని భరోసా కల్పించారు.అలాగే చాలా రోజుల నుండి కాలు నొప్పితో భాదపడుతున్న ఎలుక గంగయ్య ను పరామర్శించారు. అనంతరం సంగయపేట్ పెద్దచెరువు ను సందర్శించి పరిశీలించారు. గంగమ్మకు కొబ్బరికాయ కొట్టి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. తహసిల్దార్ శ్రీనివాస్ చారి, ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా, మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు గౌరీశంకర్, డీసీఎం ఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్ , మాజీ ఎంపీపీ మంజుల కాశినాథ్, మాజీ జడ్పీటీసీ మేఘ మాల సంతోష్,మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ ఐ ప్రభాకర్, వెంకట్ రెడ్డి, యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి,చిట్యాల యాదయ్య,భాను ప్రకాష్ రెడ్డి, ఆంజనేయులు, రవీందర్ పాటిల్ తదితరులు ఉన్నారు.

## విఘ్నేశ్వరుని దయతో ప్రజలకు అండగా నిలుస్తాం

**ఎస్పీ డి వి శ్రీనివాస్ చారి**



**మెదక్ (ప్రజాజ్యోతి ) ఆగస్టు 29 :** ఆదిదేవుడు గణపతి ఆశీస్సులతో ఎల్లపుడు ప్రజలకు అండగా పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస్ రావ్ స్పష్టం చేశారు. గత రెండు రోజులుగా జిల్లా వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల కారణంగా రక్షణ చర్యలను ప్రత్యక్షంగా పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చి మొదటిసారిగా వినాయక పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచే బాధ్యతను పోలీసులు సమర్థవంతంగా నిర్వర్తించారు. ఎస్డి ఆర్ ఎఫ్ , ఎన్డి ఆర్ ఎఫ్, పోలీస్ బృందాలు సమన్వయంతో పని చేసి అనేక ప్రాణాలను రక్షించారాని అన్నారు. అలాగే వర్షాలు తగ్గుముఖం పట్టినా చెరువులు, వాగులు, నదులు ఇంకా ప్రమాదకరంగా ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రయాణాలు చేయవద్దని సూచించారు. ప్రజల భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ కృషి చేస్తారని, ఎలాంటి సహాయం కావాలన్నా తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## నూతన ఫైర్ అండ్ రెస్క్యూ వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**నారాయణఖేడ్ ఆగస్టు 29(ప్రజాజ్యోతి ):**సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ఫైర్ స్టేషన్ కార్యాలయం ఎదుట శుక్రవారం నూతన ఇసుజు ఫైర్ అండ్ రెస్క్యూ వాహనం, అంబులెన్సు వాహనాన్ని ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఖేడ్ నియోజకవర్గం ప్రజలకు, రైతులకు తెలియజేయునది ఏమనగా గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి మెదక్ జిల్లాకు మరియు ముఖ్యంగా నారాయణఖేడ్ నియోజకవర్గానికి ప్రత్యేక రెస్క్యూటీమ్ నారాయణఖేడ్ ఫైర్ స్టేషన్లో ఏర్పాటు చేయ్యడం జరిగింది. కావున నియోజకవర్గంలో ఎక్కడైనా వర్షాల వలన ప్రజల ఇబ్బందులు ఎదురైతే అలాగే ఎక్కడైనా చెరువుల యొక్క వంతెనను తెగి ప్రజలకు ఇబ్బందులు ఎదురైతే ఎక్కడికైనా ప్రయాణించే సమయంలో అకస్మాత్తుగా ప్రమాదానికి గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 101, ఫైర్ ఆఫీసర్ కార్యాలయం మొబైల్ నెంబర్ నెంబర్లకు సంప్రదించాలి ఫైర్ ఆఫీసర్ యొక్క సేవలను మరియు ప్రభుత్వ సేవలను ఉపయోగించాల్సిందిగా కోరుతున్నామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఫైర్ ఆఫీసర్, ఫైర్ సిబ్బంది, ప్రత్యేక రెస్క్యూ టీం సభ్యులు, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, రమేష్ చౌహాన్, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, బి.రాజు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో కదిలిన పంచాయతీ అధికారులు.






అక్రమాలపై పంచాయతీ అధికారుల ఉక్కుపాదం.

ప్రజా జ్యోతి దినపత్రిక ఎఫెక్ట్..

స్పందించిన జిల్లా మండల పంచాయతీ అధికారులు.

ప్రహరీ గోడ కూల్చివేత, బాబా సీజ్.






**కొండాపూర్ ప్రజా జ్యోతి** గత రెండు నెలలుగా కొండాపూర్ మండలంలో అక్రమ వెంచర్ల నిర్మాణాలు, అనుమతులు అనుమతులు లేకుండా వ్యాపారాలు చేస్తున్న దాబాను, వెంచర్లలో నక్షబాట కబ్జా పై పంచాయతీ అధికారులు శుక్రవారం మాందాపూర్ గ్రామ శివారులో విదుర వెంచర్లో రైతులు వెళ్లే నక్షబాటను వెంచర్ యజమానులు కబ్జాకు గురి చేస్తే డి ఎల్ పి ఓ అనిత మండల పంచాయతీ సిబ్బంది కలిసి వెంచర్ యజమానులను హెచ్చరించి నక్షబాట రెండు రోజుల్లో బాగు చేయాలని లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే అనుమతులు లేకుండా గిర్మాపూర్ శివారులో ఉన్న దాబాను సిజ్ చేసారు. దీనితోపాటు మునిదేవుని పల్లి గ్రామానికి చెందిన శ్రీ రిది రఘునాథ్ డెవలపర్స్ లో ఎలాంటి అనుమతులు లేకుండా భారీ ప్రహరీ గోడ నిర్మించడంతో డి ఎల్ పి ఓ ఎంపీ ఓ పంచాయతీ కార్యదర్శి వెంచర్ కి వెళ్లి ప్రహరీ గోడను తొలగించారు. ఈ సందర్భంగా డిఎల్పిఓ అనిత మాట్లాడుతూ ఎవరైనా అనుమతులు లేకుండా అక్రమాలకు పాల్పడినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. అనుమతులు లేకుండా అక్రమంగా పనులు చేయడం నేరమని అన్నారు. రైతులకు ఇబ్బందికరంగా ఉన్న భారీ ప్రహరీ గోడను తొలగించడంతో స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డి ఎల్ పి ఓ వెంట ఎంపీ ఓ శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి కిషోర్, నవీన్,రజిని పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# భూములు కోల్పోయిన రైతులకు అండగా ఉంటా.

ఎంపి రఘునందన్ రావు.



**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని తొగర్పల్లి గ్రామ శివారులో 418 సర్వే నంబర్లో భూమిని కోల్పోయిన రైతులకు ఇళ్ల స్థలాలు ఇప్పివాల్సిందిగా భారతీయ జనతా పార్టీ మండల పార్టీ పక్షాన కోరారు. ఈ సందర్భంగా ఎంపి రఘునందన్ రావు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తాం అని చెప్పి తొగర్పల్లి రైతుల దగ్గర భూమి తీసుకున్నారు.దానికి పరిహారంగా భూమి కోల్పోయిన రైతులకు పరిహారంతో పాటు ఇళ్ల స్థలాలు కూడా ఇస్తాం అన్నారు. దాదాపు కొన్ని సంవత్సరాల నుండి రైతులు ఇళ్ల స్థలాల గురించి వేచి చూస్తున్నారు.ఇప్పటి వరకు ప్రభుత్వం రైతులకు ఇళ్ల స్థలాల పొజిషన్ చూయించలేదు. కాని కొన్ని రోజుల క్రితం వచ్చి కార్పొరేట్ సంస్థకు మాత్రం ప్రభుత్వం వెంటనే భూమిని మంజూరు చేసింది.కార్పొరేట్ సంస్థల మీద ఉన్న శ్రద్ధ ప్రభుత్వానికి పేద రైతుల పైన లేకుండా పోయింది. కచ్చితంగా వెంటనే ప్రభుత్వం స్పందించి త్వరలోనే పేద రైతులందరికి ఇళ్ల స్థలాలు ఇచ్చి న్యాయం చేయాలి అని అన్నారు. లేకుంటే రైతులందరితో కలిసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తాం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎల్లప్పుడు రైతులకు అండగా ఉంటా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు మల్లేశం, మండల ప్రధాన కార్యదర్శి శివ, నాయకులు కిషన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణఖే డిపో సందర్శించిన సంగారెడ్డి ప్రాంతీయ అధికారి విజయ భాస్కర్.

. డిపో మేనేజర్ మల్లేశం...



**కల్హే ర్. 29. ఆగస్టు టప్రజా జ్యోతిఊ** సంగారెడ్డి జిల్లాలోని ఏకైక నారాయణఖే డిపోను తనిఖీ చేయడం జరిగినది. అలాగే పులకుర్తి చాలికి నెల్కల్ రోడ్డును పరిశీలించడం జరిగినది. నాయేల్కల్ బస్టాండ్ ను తనిఖీ చేయడం జరిగినది. ఆర్ఎం వెంట డి ఎం మల్లేశయ్య. సంగారెడ్డి నుండి వచ్చిన ఆర్ఎంపీఏ కనకరాజు. సంగారెడ్డి నుండి వచ్చిన మెకానికల్ ఇంజనీర్ రాజు. ఆర్ఎం పర్సనల్ అసిస్టెంట్ మేనేజర్ శివరాం. డిపోలో రికార్డ్స్ తనిఖీ చేయడం జరిగినది నారాయణఖేడ్ అసిస్టెంట్ మేనేజర్ నరసింహులు నారాయణఖేడ్ మెకానికల్ ఇంజనీర్ దశరథ రావు విజిలెన్స్ హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ అలాగే డిపో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

## గంగమ్మ దేవికి పూజలు



కౌడిపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు 29 మండల పరిధిలోని కన్నారం గ్రామ చెరువు శుక్రవారం రోజున అలుగు పారడంతో గ్రామ పెద్దలు చిన్నలు అందరు కలిసి తెప్పోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు తెప్పోత్సవంలో భాగంగా గ్రామ కమ్యూనిటీ హాల్ నుండి డప్పు చప్పుళ్లతో శివసత్తుల నృత్యాలతో తేప్పను ఎదుర్కోలు జరిపి చెరువులో తేప్పను వదిలారు అనంతరం గంగమ్మ దేవికి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు గత 9 సంవత్సరాల తరువాత చెరువు అలుగు పారడంతో గ్రామస్తులందరూ ఆనందం వ్యక్తపరిచారు కార్యక్రమంలో గ్రామ పెద్దలు చిన్నలు మహిళలు గ్రామ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## కలావేధిక నిర్మాణానికి రూ.25000. విరాళం.




ముని పల్లి ,ఆగస్టు 29,ప్రజా జ్యోతి ముని పల్లి మండల పరిధిలోని మల్లిఖార్జున పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కళా వేదిక నిర్మాణానికి విజయపౌండేష న్ వారి ఆధ్వర్యములో విజయ కుమార్ రాజు పేరున వారి భార్య వసుంధర లక్ష్మి రూ. 25000లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంగమేశ్వర్ అందించటము జరిగిందని ఏ.యం.సి. డైరెక్టర్ మహేష్ కురుమ ఒక ప్రకటనలో తెలిపారుఈసందర్భంగా విజయ పౌండేష న్ వారికి ధన్య వాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాఖ అధ్యక్షులు వెంకటేశ్, మాజీ ఉప సర్పంచ్ గడిలవిఠల్ రెడ్డి, మ్యాతరిభాలరాజు, భుక్క ఫాతు, జాకీర్, పాండు, ఉపాధ్యాయులు అశోక్ కుమార్, రమణ, గుణాకర్, తదితరులు పాల్గొన్నారు.ఫోటో.

# వరి మరియు పత్తి పంటను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి

: జావీద్

**రేగోడ్ ప్రజా జ్యోతి (29 ఆగష్టు):** శుక్రవారం మండలంలోని రేగోడ్, గజవాడ గ్రామాలలో వరి మరియు పత్తి పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి జావీద్ గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రైతులు పాటించాల్సిన వ్యవసాయ సూచనలు చేశారు. పత్తి వంటి పంట పొలాల నుండి నీరు నిలిచి ఉన్నట్లయితే, త్వరగా బయటకు పంపేందుకు మురుగునీటి కాలువలను ఏర్పాటు చేయాలని, ఎరువుల వాడకం, పైపాటుగా వేసే ఎరువులు, పురుగు మందుల పిచికారిని తాత్కాలికంగా నిలిపివేయాలని,వర్షాలు తగ్గిన తరవాత పంట త్వరగా కోలుకోవడానికి, లీటరు నీటికి 5 గ్రా చొప్పున 19. 19.19 ద్రావణాన్ని లేదాలీటరు నీటికి 5-10 గ్రాముల మల్టి ని పిచికారి చేయాలని తెలిపారు. పత్తిలో అధిక వర్షాల కారణంగా మొదలు తెగులు ఆశించే అవకాశం ఉందని, దీని నివారణకు, లీటరు నీటికి 3 గ్రా. కాపర్ ఆక్సీ క్లోరైడ్ కలిపి మొక్కల మొదళ్లలో తడిచే విధంగా పిచికారి చేయాలని తెలిపారు.వర్షాలు తగ్గిన తర్వాత పొలంలో అంతర కృషి చేయడం వల్ల కలుపు



మొక్కలను తొలగించడంతో పాటుగా పొలంలో అధిక తేమను నివారించవచ్చని అధికారులు తెలిపారు. మండలంలోని ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకుఆయా గ్రామాల్లో పత్తి ,వరి,పెసరి, మినిము మిగతా పంటలు పూర్తిగా, పాక్షికంగా నష్టం జరిగినందున పంటలకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం వెంటనే తమకు సహకరించాలని రైతులు కోరారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# తిరగరాయని చరిత్ర సృష్టించిన ధ్యాన్చంద్,,,,,

దేశానికే కాకుండా ప్రపంచానికి తలమానికం,,,,

ధ్యాన్స్ సేవలు సాధన భవిష్యత్ వర్గాలకు సుమార్గం,,,,

జాతీయ క్రీడా దినోత్సవం ధ్యాన్చంద్ జయంతి సందర్భంగా హాకీ పోటీలు,,





**ప్రజా జ్యోతి రామాయంపేట ఆగస్టు 29,,,** భారతదేశ హాకీ మాంత్రికుడైన ధ్యాన్చంద్ తన అకుంఠిత దీక్షతో క్రీడా చరిత్రలో ఎవరు తిరిగి రాయని చరిత్ర సృష్టించాడని రామాయంపేట సమీకృత హాస్టల్ వార్డెన్ చంద్ర శేఖర్ ఆయన రామాయంపేట కళాశాల మైదానంలో హాకీ క్రీడాకారుడు లెజెండ్ ధ్యాన్చంద్ 111వ జయంతి సందర్భంగా స్థానిక యువజ్యోతి స్పోర్ట్స్ ఫుట్బాల్ అకాడమీ సిద్దిపేట మై భారత్ యువ భారత్ కేంద్రం ద్వారా చేసిన జయంతి క్రీడా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉత్తమ క్రీడాకారుడుగా ప్రపంచ స్థాయిలో ఒలంపిక్ పోటీలలో భారతదేశానికి వరుసగా మూడుసార్లు ఆకి క్రీడలో బంగారు పథకాలను అందించటలో ముఖ్యపాత్ర వహించాడు. అన్నారు అలాంటి క్రీడాకారుని భారత చరిత్రలో నిలిచిన ఆయనకు తప్పనిసరిగా భారతరత్న ఇవ్వాల్సి ఉందా ని ప్రభుత్వము అందించాలని కోరారు యువ జ్యోతి ఫుట్బాల్ అకాడమీ స్పోర్ట్స్ క్లబ్ కోఆర్డినేటర్ సత్యనారాయణ మాట్లాడుతూ ధ్యాన్చంద్ ఉత్తమ క్రీడాకారుడే కాకుండా దేశభక్తుడని కొనియాడారు. 1932 జర్మన్ లో జరిగిన హాకీ ఒలంపిక్ ఫైనల్ పోటీలలో అప్పటి ప్రపంచ నియంత అడల్ఫ్ హిట్లర్ చూస్తుండగానే ఎనిమిదిగోలుతో ఓడించడం జరిగిందన్నారు. అది చూసిన హిట్లర్ ధ్యాన్చంద్ నూతన దేశ పౌరుషత్వం తీసుకొని తాను సేనాధిపతి పదవినిస్తానని ఆశ చెప్పాడు. కానీ ధ్యాన్చంద్ ధైర్యంగా నేను నా దేశాన్ని అమ్ముకోనని చెప్పడం పట్ల ఆయన దేశభక్తి చాటుకున్నాడు అన్నారు. ఇంద్ర గాంధీ స్టేడియం ముందు తొలగించిన ధ్యాన్చంద్ విగ్రహాన్ని తిరిగి నిర్మించాలని విగ్రహం తొలగించడం వల్ల క్రీడాకారుల మనసు నొప్పించడం జరిగిందన్నారు. అక్కడ తిరిగి విగ్రహం స్థాపించే వరకు పోరాటం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హాకీ క్రీడాకారులకు పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో గెలుపొందిన క్రీడాకారులకు మెమోటలు అందించడం జరిగింది.

# బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

**అకాల వర్షానికి కూలిన ఇండ్లు**

**కూలిపోయిన ఇండ్లకు తక్షణంగా ఆర్థిక సాయం అందించాలి**

**బిజెపి మండల పార్టీ అధ్యక్షులు జిగిరి అమర్**



**దుబ్బాక, ఆగస్ట్ 29,( ప్రజా జ్యోతి):-** ఎడతెరిపి లేకుండా గత మూడు రోజులుగా అకాల వర్షంతో అనేక పాత ఇల్లు కూలిపోవడం చాలా బాధాకరమని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు జిగిరి అమర్ అన్నారు. శుక్రవారం రోజున మిరిదొడ్డి మండలం లక్ష్మీనగరం గ్రామంలో అకాల వర్షానికి కూలిపోయిన పబ్బతి సులోచన ఇంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అకాల వర్షంతో మిరుదొడ్డి మండలంలోని పలు గ్రామాల్లో కూలిపోయిన ఇండ్లకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని అన్నారు. అంతేకాకుండా తక్షన సాయం కింద ప్రతి ఇంటికి పది వేల రూపాయలు అందించాలన్నారు.

## వినాయక మండపాల నిర్వహణ పనితీరును సమీక్షించిన. సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్

మధుసూదన్ రెడ్డి..ఎస్




**కల్హే ర్. 29. ఆగస్టు ప్రజా జ్యోతి.** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం మండల కేంద్రమైన కల్హేర్ లోని గ్రామాలలో ప్రతిష్టించిన వినాయక మండపాలను స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ రెడ్డి తన సిబ్బందితో పర్యవేక్షించారు. నిర్వాహకులతో మాట్లాడుతూ విద్యుత్ అపాయాలను జరగకుండా పర్యవేక్షించాలని సమయ అనుకూలంగా వ్యవహరించి ధూప దీపాలను నిర్వహించాలని తెలిపారు ఈ రోజు ఇందిరానగర్, కల్హేర్, %శ్రీ%,బీబీ పెట్, మార్డి ఖానపూర్ కె ,జామ్లా నాయక్ తండా ,తుకారమ్ తాండ ,ఫాతేపూర్ గ్రామాల్లో ఉన్న వినాయక విగ్రహాలను పరిశీలించి తగు జాగ్రత్తలు తీసుకోగలరని. అన్ని రకాలైన సకల సౌకర్యాలను భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏదైనా అనివార్యం గానీ ఏదైనా సంఘటన జరిగితే వెనువెంటనే పోలీసుల సహకారం తీసుకోగలరు అని గణేష్ విగ్రహ నిర్వాహకులకు సూచనలు చేశారు

## కాలం చెల్లిన బీరు తాగిన యువకునికి అస్వస్థత

**- హుటాహుటిన బాధితుడిని ఆస్పత్రికి తరలింపు**

**- దుబ్బాక పట్టణంలో ఘటన**


GOVT. MEDICAL COLLEGE AND GOVT. GENERAL HOSPITAL

CASUALTY OPD CARD

**దుబ్బాక, ఆగస్టు29, ( ప్రజా జ్యోతి):-** కాలం చెల్లిన బీరు తాగిన ఓ వ్యక్తి అస్వస్థతకు గురైన సంఘటన దుబ్బాక పట్టణంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, స్నేహితులు తెలిపిన వివరాల ప్రకారం దుబ్బాక పట్టణానికి చెందిన వ్యక్తి రేణుక మాత వైన్స్ లో మొదట రెండు బడ్వైజర్ బీరును కొనుగోలు చేసి తాగాగా, కడుపు లో మంట రావడంతో డౌట్ వచ్చి మరలా అదే వైన్సు వెళ్లి మరో బడ్వైజర్ బీరును కొనుగోలు చేసి పరిశీలించి చూడగా దానిపై ఎక్స్పైర్ అయిన డేట్ ఉంది. కాగా,తనకు కడుపు నొస్తుందని సదరు వ్యక్తి వైన్స్ వద్దకు వెళ్లగా సిండికేట్ యజమా నులు బాధితుని దుబ్బాక పట్టణంలో అమృత ఆసుపత్రిలో చూపించి చేతులు దులుపుకున్నారు.ఆ తర్వాత కడుపులో మంట తీవ్రంగా రావడంతో వెంటనే మెరుగైన వైద్యం కోసం సిద్దిపేటలోని ఓ ప్రైవే ట్ ఆస్పత్రిలో చేరాడు. అయితే వైద్యులు బాధితునికి వైద్య పరీక్షలు నిర్వహించార ని బాధితుని కుటుంబ సభ్యులు తెలిపా రు. ప్రస్తుతం బాధితుడు కోలుకోవడానికి సమయం పడుతుందని ఆసుపత్రి వైద్యులు వెల్లడించారు.

# శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించుకోవాలి

దుబ్బాక సీఐ పాలేపు శ్రీనివాస్

**దుబ్బాక, ఆగస్ట్ 29, ( ప్రజా జ్యోతి):-** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని దుబ్బాక సీఐ పాలెపు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం దుబ్బాక పోలీస్ సర్కిల్ కార్యాలయంలో వినాయక మండప నిర్వాహకులతో ఏర్పాటు చేసిన పీస్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మండపాల వద్ద ప్రతి రోజు రాత్రి ఇద్దరూ చొప్పున కాపలాగా ఉండాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలకు తావు లేకుండా చూసుకోవాలని, సమస్యలు ఉత్పన్నమైతే తక్షణమే విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించాలని కోరారు. నిమజ్జనం రోజున పెద్ద చెరువు వద్ద పురపాలిక సిబ్బందితో కలిసి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని, గత ఈతగాలను అందుబాటులో ఉంచుతామని, నిమజ్జనానికి క్రేన్ సౌకర్యం కూడా కల్పించనున్నట్లు




తెలిపారు. పట్టణ ప్రజల సహకారంతో వినాయక నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో దుబ్బాక ఎస్సై కే. కీర్తి రాజు, మండపనిర్వాకులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో వినాయక ఉత్సవాలను జరుపుకోవాలి

**చేర్యాల/మద్దూరు, ఆగస్టు 29(ప్రజాజ్యోతి):**వినాయక నవరాత్రుల సందర్భంగా చేర్యాల సీఐ శ్రీనివాస్, మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్ మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక మండపాల నిర్వాహకులు, కార్యవర్గ సభ్యులతో పోలీస్ స్టేషన్‌లో వినాయక నవరాత్రుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోని వినాయక మండప నిర్వాహకులు వెంటనే నమోదు చేసుకోవాలని,రెండు బాక్స్ టైప్ లౌడ్ స్పీకర్లను మాత్రమే వాడాలని తెలిపారు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు వాటిని వినియోగించరాదని సూచించారు. డీజేలకు అనుమతి లేదనీ తెలిపారు. రాత్రి 10 గంటల తర్వాత మైకులు ఆపివేయాలి అని సీసీ కెమెరాలు, ఫైర్ సేఫ్టీ, పాయింట్ బుక్‌లను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విద్యుత్ భద్రతను పాటించాలి, వర్షాన్ని దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా ఉండాలి. ప్రశాంతమైన,



శాంతియుత వాతావరణంలో వినాయక ఉత్సవాలను జరుపుకోవాలని మాట్లాడారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఉంటే డయల్ 100కి కాల్ చేసి తెలియజేయాలని సూచించారు. పోలీసులు పెట్రోలింగ్‌ను కూడా ముమ్మరం చేస్తామని తెలిపారు. మండపం వద్ద ప్రతిరోజు తప్పనిసరిగా ఒక మండప నిర్వహకుడు ఉండవలెనని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో వినాయక మండప నిర్వహకులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ ఎస్సై సలీం కుమారుని పుట్టినరోజు సందర్భంగా ఎల్కల్ గ్రామానికి చెందిన స్వామి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేత

**రాయపోల్ ఆగస్టు 29 ప్రజా జ్యోతి** పుట్టిన రోజు వేడుకలు అనగానే ఎంతో అంగు ఆర్భాటాలు, మందు విందులు డీజే సప్పుడులతో హంగామా సృష్టించే నేటి రోజులలో కూడా పుట్టిన రోజు వేడుకలు అంటే ఎలాంటి ఆర్భాటాలు లేకుండా సాదాసీదాగా ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటూ వినూత్న ఆలోచనలతో మానవత్వాన్ని చాటుకుంటున్నారు ఎక్సైజ్ ఎస్ఐ సలీం కుటుంబం. శుక్రవారం రాయపోల్ మండలం ఎల్కల్ గ్రామానికి చెందిన కీర్తి స్వామి అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న కుటుంబంతో కొడకండ్ల గ్రామానికి చెందిన ఎక్సైజ్ ఎస్ఐ సలీం




కొడుకు అర్సాలన్ పుట్టిన రోజు వేడుకలు జరుపున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన రోజు వేడుకలు అనగానే ఈ రోజులలో ఎంతో రూపాయలు ఖర్చు పెడుతూ ఎంతో గొప్పగా వేడుకలు నిర్వహిస్తుంటారు. అలాంటి వేడుకల ద్వారా సమాజంలో తమ స్థాయిని తెలియజేసుకేనే వారు కూడా ఉన్నారు. అలా కాకుండా డబ్బులు వృధా చేసే బదులు నిరుపేదలకు ఆపదలో ఉన్నవారికి సహాయం చేస్తే ఆ కుటుంబానికి చేదోడువాదోడుగా నిలిచినట్లు ఉంటుందని ఆలోచనతో ఎల్కల్ గ్రామానికి చెందిన స్వామి గతంలో అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకుంటే వారి కుటుంబం రోడ్డున పడింది. అలాంటి కుటుంబానికి అండగా నిలవాలని ఒక నెలకు సరిపోయే నిత్యవసర వస్తువులు, ఐదువేల రూపాయలు నగదుని తన కొడుకు చేతుల మీదుగా ఆ కుటుంబానీకి అందజేసి తన కొడుకు యొక్క పుట్టినరోజు జరపడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. కుటుంబ పెద్దను కోల్పోవడం చాలా దురదృష్టకరమని అయినా సరే కుటుంబాన్ని నడిపించడం స్త్రీలకు కత్తి మీద సామే అయినప్పటికీ స్త్రీలు మొక్కువోని ధైర్యంతో కుటుంబాన్ని నెట్టుకు రావడం, అప్పుల బాధ భరించడం, పిల్లలను చదివించుకోవడం చాలా గొప్ప విషయమని స్త్రీలు నిజంగా చాలా ధైర్యవంతులని పిల్లలను సాధ్యమైనంత వరకు బాగా చదివిపిస్తేనే భవిష్యత్తులో ఇలాంటి కష్టాలు రావాని ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్ఐ సలీం అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త పులిరాజు,నర్సింలు గౌడ్, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తిరగరాయని చరిత్ర సృష్టించిన ధ్యాన్చంద్,,,,,

**దేశానికే కాకుండా ప్రపంచానికి తలమానికం,,,,**

**, ధ్యాన్చంద్ సేవలు సాధన భవిష్యత్ వర్గాలకు సుమార్గం,,,,**

**,,,, జాతీయ క్రీడా దినోత్సవం ధ్యాన్చంద్ జయంతి సందర్భంగా హాకీ పోటీలు,,**

**, ప్రజా జ్యోతి రామాయంపేట ఆగస్టు 29,,,** భారతదేశ హాకీ మాంత్రికుడైన ధ్యాన్చంద్ తన అకుంఠిత దీక్షతో క్రీడా చరిత్రలో ఎవరు తిరిగి రాయని చరిత్ర సృష్టించాడని రామాయంపేట సమీకృత హాస్టల్ వార్డెన్ చంద్ర శేఖర్ ఆయన రామాయంపేట కళాశాల మైదానంలో హాకీ క్రీడాకారుడు లెజెండ్ ధ్యాన్చంద్ 111వ జయంతి సందర్భంగా స్థానిక యువజ్యోతి స్పోర్ట్స్ ఫుట్బాల్ అకాడమీ సిద్దిపేట మై భారత్ యువ భారత్ కేంద్రం ద్వారా చేసిన జయంతి క్రీడా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉత్తమ క్రీడాకారుడుగా ప్రపంచ స్థాయిలో ఒలంపిక్ పోటీలలో భారతదేశానికి వరుసగా మూడుసార్లు హాకీ క్రీడలో బంగారు పథకాలను అందించటలో ముఖ్యపాత్ర వహించాడు. అన్నారు అలాంటి క్రీడాకారుని భారత క్రీడాకారులు అనుసరించాలని 1000 గోలు సాధించి ప్రపంచ చరిత్రలో నిలిచిన ఆయనకు తప్పనిసరిగా భారతరత్న ఇవ్వాల్సి ఉందా ని ప్రభుత్వము అందించాలని కోరారు యువ జ్యోతి ఫుట్బాల్ అకాడమీ స్పోర్ట్స్ క్లబ్ కోఆర్డినేటర్ సత్యనారాయణ మాట్లాడుతూ ధ్యాన్చంద్ ఉత్తమ క్రీడాకారుడే కాకుండా దేశభక్తుడని కొనియాడారు. 1932 జర్మన్ లో జరిగిన హాకీ ఒలంపిక్ ఫైనల్ పోటీలలో అప్పటి ప్రపంచ నియంత అడల్ఫ్ హిట్లర్ చూస్తుండగానే ఎనిమిదిగోలుతో ఓడించడం జరిగిందన్నారు. అది చూసిన హిట్లర్ ధ్యాన్చంద్ నూతన దేశ పౌరుషత్వం తీసుకొని తాను సేనాధిపతి పదవినిస్తానని ఆశ చెప్పాడు. కానీ ధ్యాన్చంద్ ధైర్యంగా నేను నా దేశాన్ని అమ్ముకోనని చెప్పడం పట్ల ఆయన దేశభక్తి చాటుకున్నాడు

అన్నారు. ఇంద్ర గాంధీ స్టేడియం ముందు తొలగించిన ధ్యాన్చంద్ విగ్రహాన్ని తిరిగి నిర్మించాలని విగ్రహం తొలగించడం వల్ల క్రీడాకారుల మనసు నొప్పించడం జరిగిందన్నారు. అక్కడ తిరిగి విగ్రహం స్థాపించే వరకు పోరాటం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హాకీ క్రీడాకారులకు పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో గెలుపొందిన క్రీడాకారులకు మెమోటలు అందించడం జరిగింది.

# బాధిత కుటుంబానికి కరీంనగర్ పాల డైరీ భరోసా

**- రైతు భరోసా కింద 50 వేలు అందజేత**

**దుబ్బాక, ఆగస్టు 29,( ప్రజా జ్యోతి):-** రైతు కుటుంబాలకు భరోసా ఇవ్వడమే కరీంనగర్ పాల డైరీ ఉద్దేశమని డైరీ



చైర్మన్ చల్మెడ రాజేశ్వరరావు అన్నారు. శుక్రవారం రోజున దుబ్బాక మండలం రామక్కపేట గ్రామానికి చెందిన గుంటి నర్సింలు మరణించగా అతని కుటుంబానికి కరీంనగర్ డైరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వరరావు బాధిత కుటుంబానికి 50వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసమే కరీంనగర్ పాల డైరీని ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో రైతులు సభ్యత్వం తీసుకున్నట్లయితే అనుకోని సంఘటన ఏదైనా జరిగితే వారి కుటుంబానికి కరీంనగర్ డైరీ ఆపదలో ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ డైరీ మేనేజర్ రాజు , ప్రెసిడెంట్ చింతల ప్రశాంత్ , సూపర్వైజర్ బొట్ల ప్రవీణ్ , కార్యదర్శి గుంటి కనకరాజు , డైరీ సభ్యులు పాల్గొన్నారు.

# నాలుగు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన

మండల వ్యవసాయ అధికారి నరేష్

**రాయపోల్ ఆగస్టు 29 ప్రజా జ్యోతి** ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు కుంటలు నిండడంతో పంటలు కూడా నీట మునిగిపోయాయి. మునిగిపోయిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి నరేష్ అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల పరిధిలోని కొత్తపల్లి వర్షాల వలన దెబ్బ తిన్న పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు, కుంటలు నిండి మత్తడి దుంకుతున్నాయి. వరద నీటితో కొన్ని ప్రాంతాలలో పంట పొలాలు నీట మునిగిపోయాయి. అలా నీటితో నిండిపోయిన పంట పొలాలను పరిశీలించి వాటిని రక్షించుకోవడానికి రైతులకు పలు సూచనలు చేశారు. వీలు ఉన్న చోట పంట పోలాల నుండి నీరు వెళ్ళే విధంగా కాలువలు ఏర్పాటు చేసుకొంటే పంట నష్టం తగ్గించే అవకాశం ఉంటదన్నారు. అదే విధంగా వర్షాలు తగ్గిన తర్వాత నీటిలో మునిగిన పంటలకు 19.19.19 ఒక కేజీ మరియు ఫార్ములా- 4 ఒక కేజీ ఎకరానికి పిచికారీ చేసుకున్నట్లు అయితే నీట



మునిగినా పంటలు తొందరగా కోలుకునే అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటి వరకు మన మండల పరిధిలో ప్రాథమికంగా వరి 183 ఎకరాలలో , ప్రత్తి 52 ఎకరాలలో దెబ్బతినట్లు ప్రాథమికంగా అంచనా వెయ్యటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల స్మశాన వాటికకు స్థలం కేటాయించాలి

మంత్రి వివేక్ ఆదేశాలతో కలెక్టర్ కు వినతిపత్రం

**సిద్దిపేట, ఆగస్టు 29, (ప్రజాజ్యోతి):-**ముస్లిం అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది అని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. గత పది సంవత్సరాల నుండి ముస్లిం లకు స్మశానవాటిక కావాలి కోరితే అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు అని అన్నారు. సిద్దిపేటలో కొందరు ముస్లిం నాయకులు తంజీం ను తమ వ్యక్తిగతంగా వాడుకున్నారని ఆరోపించారు. ముస్లింలకు స్మశానవాటిక కోసం ఐదు ఎకరాల స్థలం కావాలని జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకు వెళ్లగా కలెక్టర్ తో మాట్లాడారని, శుక్రవారం నాడు ఈ రాజకీయం ముసుగు తగిలించవద్దు అని అన్నారు. ఏ పార్టీలో ఉన్న ముస్లింల అభివృద్ధికి పాటుపడాలని తమకు నచ్చినట్టుగా వ్యవహరించ వద్దు అని అన్నారు. బీసీ బిల్లు వస్తే ముస్లింలకు లాభం జరుగుతుంది అని, అడ్డుకోవడానిక్ బీజేపీ కేంద్ర ప్రభుత్వం



తెలంగాణ బీజేపీ నాయకులు అడ్డుపడుతున్నారన్నారు. గత పది సంవత్సరాలలో ముస్లింలకు కేంద్రం ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఏమీ చేయలేదని ,పది సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీ ముస్లింలను ఓటు బ్యాంకులాగా వాడుకుందన్నారు. ముస్లింలను గుర్తించిన కాంగ్రెస్ వల్లే ముస్లింల అభివృద్ధి ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వహాబ్, రషద్, గయాజుద్దీన్ ,అజ్మత్, నజ్జు, చోటా అజ్మత్, మధు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



చేర్యాల ఆగస్టు 29(ప్రజాజ్యోతి):చేర్యాల పట్టణానికి చెందిన ఇప్పకాయల శ్రీనివాస్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన 60 వేల రూపాయల చెక్కును జనగామ డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ తెలంగాణ రాష్ట్రంలోని పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేందుకు ఉద్దేశించిన ప్రభుత్వ పథకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల టౌన్ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, కొమురవెల్లి మాజీ చైర్మన్ ఆడెపు చంద్రయ్య, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మంచాల చిరంజీవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాల లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బొజ్జ గణపయ్యకు పూజలు

- ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలి
- ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ హేమరాజ్ సింగ్



**దుబ్బాక, ఆగస్టు 29 , (ప్రజా జ్యోతి):-** బొజ్జ గణపయ్య ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని దుబ్బాక ప్రభుత్వాసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ అన్నారు. దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన వినాయకునికి నవరత్నత్సవంలో భాగంగా మూడవరోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హేమరాజ్ సింగ్ మాట్లాడుతూ.... ప్రతి ఏటా ప్రభుత్వాసుపత్రిలో వినాయకుని ఏర్పాటు చేయడం ఆనవాయితీగా కొనసాగుతుందన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు చల్లగా ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. ఈ ఉత్సవాలు ఆస్పత్రిలో సానుకూల వాతావరణంను తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. పూజా కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## బాల సదనంలో జన్మదిన వేడుకలు



**సిద్దిపేట, ఆగస్టు29(ప్రజాజ్యోతి):-** సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ పుట్టినరోజు వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలోని బాల బాలికల బాలా సదనం హాస్టల్లో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మార్క సతీష్ కుమార్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. పిల్లలకు బకెట్స్, మగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ మాజీ మంత్రి ఆనంతుల మదన్ మోహన్ ఆధ్వర్యంలో సిద్దిపేట అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ జిల్లాలోని అన్ని స్థానాల్లో విజయం సాధించటమే అసలైన నివాళి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వహీద్ ఖాన్, చాంద్ పాషా, ముద్ద లక్ష్మి, భవాని, పద్మశ్రీ, సన, నర్సింగ్ యాదవ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా జీతాలివ్వాలి

-సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ డిమాండ్

**సిద్దిపేట,ఆగస్టు 29,(ప్రజాజ్యోతి)బీ–** గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులకు ప్రతినెల 5వ తేదీ లోపు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు ఇస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సి,హెచ్ రవి కుమార్ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి తునికిమహేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రోజు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ధర్నా నిర్వహించి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ ఏవో అబ్దుల్ రెహామాన్ కు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఆన్లైన్లో పేర్లు నమోదు కాని వారి పేర్లను నమోదు చేయకపోవడంతో తక్కువ వేతనాలు ఇస్తూ తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే తక్షణమే వీరిని ఆన్లైన్లో పేర్లు నమోదు చేయాలని వారు కోరారు. వినాయక చవితి దసరా పండుగల సందర్భంగా వీరితో అదన పనిచేయించుకుంటున్న ప్రభుత్వం అదనపు వేతనం ఇవ్వడం లేదని వారన్నారు. జిల్లాలో అనేక గ్రామపంచాయతీలలో సిబ్బందికి బట్టలు చెప్పులు నూనెలు గ్లౌజులు సబ్బులు వర్షం కోట్లు మొదలైనవి ఏమి ఇవ్వకుండా వీరితో పని చేయించుకుంటున్నారని వీరికి రక్షణ ప్రతినెల 5వ తేదీలోపు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు ప్రతి నెల ఇవ్వాలని వేతనాలు 26 వేల రూపాయలు ఇవ్వాలని గ్రామపంచాయతీ కార్మికులందరికి ఉద్యోగ భద్రత కల్పించి




పర్మినెంట్ చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. ఈనెలలో ఇద్దరు కార్మికులు చనిపోతే నేటికి నష్టపరిహారం ఇవ్వలేదు. అందుకు కారణం అయిన అధికారులపై చర్యలు తీసుకోవాలని అధికారులకు విన్నవించినా నేటికి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించకపోతే సంఘం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారి హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు అమ్ముల బాల్ నర్సయ్య, యూనియన్ జిల్లా అధ్యక్షులు జలిగామ ప్రభాకర్, కోశాధికారి, చిట్యాల కనకయ్య, నాయకులు రాజమౌళి, బాకీ యాదగిరి, రాజనర్సు. మాణిక్యం,దేవవ్వ, బలనర్సావ్వ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సరిచేసుకునే అవకాశం

-పలు పార్టీల ప్రతినిధులతో సమావేశం

-పాల్గొన్న జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట ,ఆగస్టు 29,(ప్రజాజ్యోతి):–** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఓటరు జాబితాలో మార్పులు ,చేర్పులకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ హైమావతి సూచించారు. శు క్రవారం నాడు సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో గ్రామపంచాయతీ ఎన్నికల సన్నాహాల్లో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ జిల్లాలో 508 గ్రామపంచాయతీలకు గాను 4508 పోలింగు స్టేషన్ లలో 1 జూలై నాటికి 6,55,958 ఓటర్లు ఉన్నారన్నారు.వీటికి సంబంధించి 508 గ్రామపంచాయతీలలో ఓటర్ లిస్ట్ పబ్లిష్ చేయడం జరుగుతుందని, వేరు వేరుగా ఇంటి నెంబర్ ఉన్న కుటుంబ సభ్యులను ఒకే వార్డులో చేర్చే సవరణ చేయడం జరిగిందని, మరణించిన వారి వివరాలు



లిస్ట్ లో మార్కింగ్ చేస్తే మరణం అని వస్తుందని తెలిపారు. ఈ ఓటర్ జాబితాపై ఇతరత్రా ఎలాంటి సందేహాలు ఉన్నట్లయితే ఆయా గ్రామపంచాయతిలో , మండల ఎంపిడిఓ కార్యాలయం లో అప్లికేషన్ పెట్టుకోవాలని తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా గ్రామపంచాయతీ అధికారి దేవకీ దేవి, వివిధ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భార్యను హత్య చేసిన కేసులో

## భర్తకు జీవిత ఖైదు,రూ.2500 జరిమాన

కీలక తీర్పును వెలువరించిన ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ -సెషన్స్ జడ్జీ రత్న పద్మావతి

నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరు

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల :** భార్యను హత్య చేసిన ఘటనలో భర్త కు జీవిత ఖైదు తోపాటు రూ.2500 జరిమానా విధిస్తూ ప్రిన్సిపాల్ డిస్టిక్ ఁ సెషన్స్ జడ్జీ రత్న పద్మావతి శుక్రవారం కీలక తీర్పును వెలువరించారని ,నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించు కొలేరని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.వివరాల్లోకి వెళ్తే జిల్లాలోని రాయికల్ పట్టణానికి చెందిన అరిపల్లి సత్తయ్య, సుధారాణి భార్యా భర్తలు వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు.సత్తయ్య ఇంటి వద్ద ఉంటూ ఏ పని చేయకుండా నిత్యం భార్యను వేధిస్తూ ఉండేవాడు.ఇదే విషయంలో భార్యాభర్తలకు తరచూ గొడవలు కావడం జరిగింది. ఈ యొక్క గొడవల కారణంగా సుధారాణి ఇంట్లో నుండి వెళ్లిపోయి వేరే దగ్గర కిరాయి ఉంటూ జీవనం కొనసాగించేది. సుధారాణి తన కొడుకుల బాగోగులు చూసుకుంటూ ఉండేది ఇది నచ్చని సత్తయ్య, సుధారాణి కి కిరాయి ఉంటున్న ఇంటికి వెళ్ళి గొడవను సృష్టిస్తూ,ఎలాగైనా చంపుతానని బెదిరిస్తూ ఆమెను చేతితో కొట్టేవాడు. సుమారు 5 నెలల అనంతరం కిరాయి ఇంటిని కాళి చేసి తన సొంత ఇంట్లో భర్తతో వేరుగా ఉంటూ జీవనం సాగిస్తూ ఉండేది.16 ఆగస్టు 2020 రోజున సాయంత్రం 4 గంటల సమయంలో భార్యాభర్తల మధ్య గొడవ కాగా సత్తయ్య సుధారాణి ని ఎలాగైనా చంపాలని ఉద్దేశంతో పదునైన ఆయుధంతో సుధారాణి గొంతు కోసి హత్య చేశాడు.మృతురాలి కొడుకు ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై ఆరోగ్యం నిందితుని పై కేసు నమోదు చేయగా రూరల్ ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్ ఇన్వెస్టిగేషన్ చేసి చార్జీ షీట్ దాఖలు చేసి నిందితుడు సత్తయ్య(57) కోర్టులో హాజరుపరచగా సాక్షులను విచారించిన ప్రిన్సిపాల్ డిస్టిక్ ఁ సెషన్స్ జడ్జీ రత్న పద్మావతి నిందితునికి జీవిత ఖైదు తో పాటు రూ. 2,500 జరిమానా విధిస్తూ శుక్రవారం తీర్పును వెలువరించారు.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించు కోలేరని పోలీసులు, ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ,

## సీ.సీ కెమెరాల నిఘానిడలో..

## బస్వాపూర్



**కోహెడ, ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)** బస్వాపూర్ లో.. ఐదు సీ.సీ కెమెరాలను, హుస్నాబాద్ ఏసిపి సదానందం, సీఐ శ్రీనివాస్, కోహెడ ఎస్ఐ అభిలాష్ గురువారం ప్రారంభించారు. కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ట్రాక్టర్ యూనియన్ సభ్యులను అలాగే గ్రామస్తులను అభినందించారు నాలుగు సీ.సీ కెమెరాలు, సోలార్ సిస్టంతో ఒక కెమెరాను ఏర్పాటు చేశారు.హుస్నాబాద్ డివిజన్ పరిధిలోనీ, గ్రామాలలో.. సీ.సీ కెమెరాల ఏర్పాటుకు.. ప్రజలు, ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు వివిధ సంఘాల నాయకులు సహకరించాలని ఎసిపి సదానందం తెలిపారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని తెలిపారు. సీసీ కెమెరాలు ఉన్నచోట నేరస్తులు నేరం చేయడానికి వెనుకడుగు వేస్తారని చెప్పారు. ప్రజలకు సెన్సాఫ్ సెక్యూరిటీ రక్షణ కల్పించడంలో సీ.సీ కెమెరాలు కీలకపాత్ర వహిస్తాయని, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని తెలిపారు. సైబర్ నేరాల పట్ల కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియా అవసర మైనానంత వరకే ఉపయోగించుకోవాలి, గంజాయి ఇతర మత్తుపదార్థాల నిర్మూలనకు ప్రజల సహకారం చాలా ముఖ్యమని తెలిపారు. ముఖ్యంగా పిల్లల పట్ల, తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలి, వారి ప్రవర్తనలో ఏమైనా మార్పు వస్తే, పోలీసులకు సమాచారం అందించాలన్నారు.వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలి. గ్రామంలో ఏవైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరుగుతున్నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, లేదంటే డయల్ 100 కాల్ చేసి తెలపాలని సూచించారు.ప్రజల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు సీ.సీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతలు కోహెడ పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

## జీవితం పై విరక్తి చెంది

## యువకుని ఆత్మహత్య



**బెజ్జంకి ఆగస్టు 29 (ప్రజా జ్యోతి) :** జీవితం పై విరక్తి చెందిన యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న విచారకర సంఘటన బెజ్జంకి అనుబంధ గ్రామం ఎల్లంపల్లిలో చోటు చేసుకుంది. పోలీసులు, మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్లంపల్లికి చెందిన సంగెం రాజేందర్ (25) గురువారం ఉదయం షాప్ కు వెళ్ళివస్తానని ఇంటి నుండి బయలుదేరి, తిరిగి రాకపోవడంతో మృతుడి తల్లి బంధువులతో, గ్రామస్థులతో వెతికి చూడగ శు క్రవారం బెజ్జంకి గ్రామ శివారులోని స్మశాన వాటిక సమీపంలో చెట్టుకు ఉరి వేసుకొని వేలాడుతూ కనబడటం జరిగింది. అప్పటికే అతడు మరణించి ఉన్నాడు. జీవనోపాధి లేక, పెళ్లి సంబంధం కుదరక పోవడతో జీవితం పై విరక్తి చెంది తన కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి తల్లి సంగెం చెంద్రవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ శంకర్ రావు తెలిపారు.

# పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

-సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్




**సిద్దిపేట, ఆగస్టు29(ప్రజాజ్యోతి):-** సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల జిల్లా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని,వరదల వల్ల పంటలు మునిగిపోయి నష్టపోయిన రైతాంగాన్ని గుర్తించి సర్వే చేసి రైతులను ఆదుకోవాలని సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి ని కోరారు శుక్రవారం నాడు సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ను కలిసి భారీ వర్షాల వల్ల కలిగిన నష్టాలను వివరిస్తూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మంద పవన్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా భారీ వర్షాలు కురిసాయని, వర్షాల వల్ల వచ్చిన వరదలతో అనేక గ్రామాల్లో పంటలు మునిగిపోయి,పంటలన్నీ ఇసుక మేటలతో,బురదతో నిండిపోయాయని, అకాల వర్షాలతో పంట నష్టం చేకూరడంతో రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉన్నారని,దీనిపై అధికార యంత్రాంగం సర్వే చేయాలని, అదేవిధంగా కొన్ని గ్రామాలలో భారీ వర్షాలకు ఇండ్లు కూలిపోయి పునరావాసం లేకుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి వారిని ఆదుకోవాలని కోరారు.చెరువులలో కుంటలలో భారీ నీరు చేరడంతో పలుచోట్ల చెరువు కట్టలు తెగిపోయి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే యుద్ధ ప్రాతిపదికన వాటికి మరమ్మత్తులు చేయించాలని అన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 50వేల రూపాయలు పంట నష్టపరిహారం కింద అందించాలని ఆయన కలెక్టర్ ను కోరారు.దీనిపై కలెక్టర్ స్పందిస్తూ భారీ వర్షాల వల్ల జిల్లాలో జరిగిన పరిణామాలను నష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన సహాయం అందేలా చొరవ తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారన్నారు. ఆయనతో పాటు సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు జేరిపోతుల జనార్ధన్ ఉన్నారు..

## బొజ్జ గణపయ్యకు ఘనంగా పూజలు

బెజ్జంకి ఆగస్టు 29 (ప్రజా జ్యోతి) : బొజ్జ గణపయ్య



ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని గుగ్గిళ్ల గ్రామంలోని కోతి వాడలో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవ నిర్వాహకులు అన్నారు. వినాయకుని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడవరోజు అయిన శుక్రవారం గణేశుని విగ్రహానికి గరికే మాలను ధరింపజేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రతి ఏటా వినాయకుని ఏర్పాటు చేయడం ఆనవాయితీగా కొనసాగుతుందన్నారు. గ్రామ ప్రజలందరిని క్షేమంగా, సుఖసంతోషాలతో ఉంచాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. ఘనంగా పూజను నిర్వహించి ప్రత్యేకంగా తయారు చేసిన నైవేద్యంను స్వామివారికి అర్పించారు. అనంతరం తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కోతి వాడ గణేష్ ఉత్సవ నిర్వాహకులు పాల్గొన్నారు.

# వర్ష బీభత్సం...అపార నష్టం

**పుష్పాలవాగు కాలువ తెగిపోవడంతో పంటలన్నీ నీటి పాలు**

**ప్రజల సమస్యలపై విచారం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి**

**రామాయంపేట :** వర్ష బీభత్సం ప్రజలను అతలా కుతల చేసింది... రామాయంపేట మండల పరిధిలోనీ పర్వతాపూర్, కాట్రీయాల గ్రామాల మధ్యలో తెగిన పుష్పాలవాగు కాలువను శనివారం మెదక్ మాజీ శాసన సభ్యురాలు శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి సందర్శించారు. అకస్మాత్తుగా కురిసిన వర్షాలతో కాలువ తెగిపోవడం, పొలాలు కొట్టుకుపోవడం, పంటలు దెబ్బతినడం వల్ల రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను ఆమె స్వయంగా పరిశీలించారు.

### ప్రజల దయనీయ పరిస్థితి

పర్వతాపూర్, కిషన్ తండా గ్రామాల ప్రజలు జలదిగ్బంధంలో చిక్కుకొని, తాగునీరు లేకపోవడం, విద్యుత్ సరఫరా నిలిచిపోవడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు వివరించారు. ఈ పరిస్థితులను దగ్గరగా చూసిన పద్మా దేవేందర్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, బాధితుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఇతర ప్రదేశాల పరిశీలన కాట్రీయాల్ గ్రామంలో ఇటీవల మంటల్లో కాలిన పూరిగుడిసెను, చిన్న చెరువు కట్టను, అలాగే అలుగును కూడా ఆమె సందర్శించారు. బాధిత కుటుంబాలను ఓదార్చి వారికి అవసరమైన సహాయం



అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట పీఏసీఎస్ చైర్మెన్ బాదే చంద్రం, బిఆర్ఎస్ యువత మండల అధ్యక్షులు రాగి ఉమామహేశ్వర్, పర్వతాపూర్ టీఆర్ఎస్ నాయకులు బోయిన స్వామి, సుభాష్, కిషన్, ఈశ్వర్, శంకర్, దప్పు విజయ్, రాజు, కాట్రీయాల్ మాజీ సర్పంచ్ మైలారం శ్యాములు, శ్రీశైలం రెడ్డి, బిక్షపతి, సాకలి స్వాములు, రాజు సెట్, సత్యపాల్, మధ్య ప్రభాకర్, భైగిరి కుమార్, బెల్లం మల్ రెడ్డి, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.